సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అందని సాగునీరు

జనగామ చౌరస్తా, మార్చి 16 : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే దేవాదుల రిజర్వాయర్ల నుంచి సాగునీరు అందలేదని, దీనికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా పర్యటనను నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు నల్ల జెండాలతో ఆదివారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం గోబ్యాక్, సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాకే సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో జిల్లాలో సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు అరిగోసపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అసమర్థతను ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయపడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవీఎల్ఎన్‌రెడ్డి, ఊడుగుల రమేశ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జఫర్‌గఢ్, మార్చి 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-2002లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాడు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి పూలమాలలతో సత్కరించి మెమెంటోలు అందించారు. మరోవైపు పాఠశాలలో రూ.లక్షా 50 వేల వ్యయంతో కళా ప్రాంగణాన్ని నిర్మించారు. పూర్వ విద్యార్థి ఏడుదొడ్ల శ్రీధర్‌రెడ్డి సొంతంగా రూ. 50 వేలు వెచ్చించి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు చేయూతనిస్తామని పలువురు తెలిపారు.

ప్రతిపక్ష పార్టీ నేతల అరెస్ట్ సిగ్గుచేటు : సీపీఎం

మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

జనగామ చౌరస్తా, మార్చి 16 : సీఎం రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా పర్యటన సందర్భంగా శనివారం అర్ధరాత్రి నుంచి ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అభివృద్ధి చేశాం, ప్రజలను ఆదుకున్నాం అని చెప్పే సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనకు వస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్ట్ చేయడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరెస్ట్‌లు చేయడం, సభలకు అనుమతి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానాలకు నిదర్శనమని విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి పాలకుల మెప్పు పొందాలనుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇదే విధానం అనుసరిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని కనకారెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మంద శేఖర్ (ఫైల్)

రఘునాథపల్లి, మార్చి 16: విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కోడూరులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడూరుకు చెందిన మంద శేఖర్ (58) ఆదివారం తన ఇంట్లోని సంప్ మోటర్ రిపేరుకు వచ్చింది. దీంతో ప్లగ్‌లో వైర్ పెట్టి రిపేరు చేసేందుకు యత్నించగా కరెంట్ షాక్ వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. శేఖర్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903

NTW-000

PLOT FOR SALE

★జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/ RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.

NT-330714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి' రద్దు

జనగామ చౌరస్తా, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌తో పాటు మండల కేంద్రాల్లో సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పరిపాలన పరమైన విధానంలో (అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్) భాగంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు దీనిని గమనించాలని కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా కోరారు.

టిప్పర్ కిందపడి బీహార్ వాసి మృతి

జనగామ చౌరస్తా, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద ఆదివారం ఓ టిప్పర్ కిందపడి బీహార్‌కు చెందిన త్రిభువన్ కుమార్ దాస్(45) మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలను జనగామ అర్బన్ ఎస్సై రాజేశ్ కుమార్ తెలిపారు. బీహార్‌లోని చీహత్తార్, మానేర్ పాట్నా మృతుడి స్వస్థలమని పేర్కొన్నారు. మృతదేహం వద్ద సికింద్రాబాద్ టూ నాగ్‌పూర్ వరకు వెళ్లే రైలు టికెట్ లభించినట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేశ్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

వేలేరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నర్మెట పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన నాయకులు

ప్రజాగ్రహంతోనే ముందస్తు అరెస్టులు

- ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు చేయాలని కాంగ్రెస్‌ను నిలదీస్తున్న ప్రజలు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సభకు ముందే అర్ధరాత్రి నుంచి బీఆర్ఎస్ శ్రేణుల అరెస్ట్

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 16 : ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని నెరవేర్చక పోగా సమస్యలపై ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతో బీఆర్ఎస్‌తోపాటు సీపీఎం, సీపీఐ పార్టీలకు చెందిన నాయకులను శనివారం అర్ధరాత్రి నుంచి అక్రమ అరెస్ట్‌లు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. సాగునీరు అందక ఎండుతున్న పంటలతో కొద్ది రోజులుగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు.. మరోవైపు మూడు నెలలుగా వేతనాలు అందని జీపీ సిబ్బంది, ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి దీనిని అమలు చేయకపోవడంతో పెద్ద ఎత్తున నిరసనలు వెలువడుతున్నాయి. రైతుభరోసా, రూ.2 లక్షల పంట రుణాల మాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. పేద మహిళలకు నెలకు రూ.2500తోపాటు పలుహామీలు వాగ్దానాలకే పరిమితమయ్యాయి. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభను ప్రజలు అడ్డుకుంటారనే భయంతో విపక్ష పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడంపై సర్వత్రా నిరసన వెలువడుతోంది. జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులతోపాటు ఆటో డ్రైవర్లు, సీపీఎం, సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి మడికొండలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. సీఎం బహిరంగ సభ అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాలఘనపురం మండలాల అధ్యక్షులు మాచర్ల గణేశ్, వారాల రమేశ్, బస్వగాని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు మారపాక రవి, కీర్తి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు ఎం రాజేశ్వర్‌రెడ్డి, రఘునాథపల్లి మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, ధర్మసాగర్ మండల ఇన్‌చార్జి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కే.సోమిరెడ్డి, వేలేర్ మండల ఇన్‌చార్జి భూపతి రాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొయ్యడ మహేందర్, జఫర్‌గఢ్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ నజీర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రంగు హరీశ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రం మధు, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చాడా ఎలియా, గంగారపు శ్రీనివాస్, సీపీఎం స్టేషన్‌ఘన్‌పూర్ మండల కార్యదర్శి మునిగెల రమేశ్, సీపీఐ నాయకుడు సత్యం తదితరులు ఉన్నారు.

ఉపాధి కల్పించాలని కోరితే అరెస్టులా..?

యువతకు ఉపాధి కల్పించాలని, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని లెదర్‌పార్క్‌ను పునరుద్ధరించి వేలాది మందికి ఉపాధి కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి పత్రికల ద్వారా తీసుకెళ్లినందుకు అక్రమ అరెస్ట్‌లు చేయడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ అన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో రమేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

నర్మెటలో..

నర్మెట : స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులను పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు కొంపెల్లి అంబేద్కర్, సీపీఎం మండల కార్యదర్శి ప్రజ్ఞపురం నర్సింహులు, వీఆర్ఏల సంఘం నాయకుడు మామిడాల రాజు ఉన్నారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి విఫలయ్యారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే అక్రమంగా బీఆర్ఎస్, ఇతర విపక్షాల నాయకులను అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. జనగామ నియోజకవర్గంలో రైతన్నలకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గోదావరి జలాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలకు నిదర్శనమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కారు విస్మరించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అయ్యాకనే ఉద్యోగాల నియామకం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, వీఆర్ఏల జేఏసీ జిల్లా నాయకుడు చెప్పల మహేశ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి, సీపీఎం నాయకుడు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి పోలీసులు బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. సిరిపురంలో ఉంటున్న పార్టీ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్‌లో నాయకుడు మబ్బు కరుణాకర్, నెల్లుట్లలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకుడు మల్లేశ్‌ను స్థానిక ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తన బలగాలతో వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిని మడికొండలోని పోలీసు ట్రైనింగ్ కేంద్రానికి వీరిని తరలించారు. నాయకులు మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రోద్బలంతోనే పోలీసులు అరెస్టు చేశారని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా అక్రమంగా అరెస్ట్‌లు చేయిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం త్వరలో కూలిపోవడం ఖాయమన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్‌ను శనివారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గాంధీనాయక్‌ను బీఆర్ఎస్ నాయకులు కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల గొంతునొక్కుతున్నారని విమర్శించారు. అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండించారు. అనంతరం గాంధీనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆదేశాల మేరకు తనను పోలీసులు అరెస్ట్ చేశారని మండిపడ్డారు. మోసాల కాంగ్రెస్ పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారని ఆయన వివరించారు.

జనగామలో అర్ధరాత్రి బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ నాయకుల అరెస్ట్

జనగామ పీఎస్‌లో బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, టీడీపీ నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 16 : సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు అందక పంటలు ఎండిపోయిన రైతులు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేయగా ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమయ్యే అవకాశం ఉందని భావించిన సర్కారు శనివారం అర్ధరాత్రి 2 గంటల నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు బీజేపీ, సీపీఎం, టీడీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేయించారు. వీరిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉంచకుండా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పలు పీఎస్‌లకు తరలించారు. బీఆర్ఎస్ జనగామ పట్టణ మాజీ కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, ఇరుగు యాకన్నతో పాటు రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్, ముసిపట్ల విజయ్ కుమార్, కొర్ర రాజేందర్ నాయక్, సీపీఎం నాయకుడు బూడిద గోపిని శనివారం అర్ధరాత్రి అరెస్ట్ చేసిన పోలీసులు వరంగల్ పోలీస్ సిటీ ట్రెయినింగ్ సెంటర్‌కు (మడికొండ)కు తరలించారు. జనగామ అర్బన్ పీఎస్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్‌కుమార్, బీజేపీ నాయకులు దేవరాయ ఎల్లయ్య, కత్తుల లక్ష్మి, సీపీఎం నాయకులు బూడిద గోపీ, జోగు ప్రకాశ్, బొట్ల శేఖర్, టీడీపీ నుంచి జేరుపోతుల కుమార్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ముగిసిన తర్వాత సాయంత్రం 4 గంటలకు వీరిని విడిచిపెట్టారు.

ధర్మసాగర్ ఠాణాలో బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడకండ్ల ఠాణాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గాంధీనాయక్

మడికొండ ఠాణాలో చిల్పూరు, లింగాలఘనపురం మండల నాయకులు

పోలీసుల అదుపులో మునిగెల రమేశ్

వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం



వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, మార్చి 16: మండలంలోని చినమడూరుకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు కామునూరి నర్సింహస్వామి చెల్లెలు కల్పన వివాహం మండల కేంద్రానికి చెందిన చిలుకూరి ఉమేశ్‌తో ఆదివారం స్థానిక భార్గవి గార్డెన్‌లో జరిగింది. వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించి కానుకలను అందించారు. అనంతరం ధరావత్ తండాలో బీఆరెస్ నాయకుడు కున్నోతు రాములు కుమార్తె వివాహానికి, ధర్మాపురంలో రుద్రోజు వీరన్న కుమారుడు శ్రవణ్ కుమార్ వివాహం పావనితో జరగగా ఎర్రబెల్లి హాజరై వధూవరులను ఆశీర్వదించి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు బస్వ మల్లేశ్, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, చింత రవి, కుతాటి నర్సింహులు, అనంతోజు కృష్ణమూర్తి, సుడిగెల హనుమంతు, తాటిపల్లి మహేశ్, గేమానాయక్, నవీన్‌నాయక్, కారుపోతుల యాదగిరి, సోమనర్సయ్య, చింతల యాదగిరి, చిలుకూరి నర్సయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

డిజిటల్ ల్యాండ్ సర్వే సెంటర్ ప్రారంభం

బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఉప్పుల సాయ్రామ్ దేవరుప్పులలో ఏర్పాటు చేసిన ఎస్వీ డిజిటల్ ల్యాండ్ సర్వే సెంటర్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సాయ్రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో బాషిపాక అబ్బయ్య, ఉప్పుల అయిలయ్య, జోగు సోమనర్సయ్య పాల్గొన్నారు.

నియామక పత్రం ఇస్తున్న నాయకులు

టీ-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా యాకయ్య

పాలకుర్తి, మార్చి 16: తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని తిరుమలగిరికి చెందిన చెరుపెల్లి యాకయ్యను నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల ఉపేందర్ మాదిగ తెలిపారు. ఈ మేరకు ఆదివారం యాకయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాదిగ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

తీగారంలో సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

జఫర్‌గఢ్, మార్చి 16 : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తీగారంలో సీపీఎం నేతృత్వంలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. సోమయ్య మాట్లాడుతూ తమ సర్వేలో గ్రామంలో మౌలిక సదుపాయాలు లేకపోగా పలు సమస్యలు వెలుగు చూశాయన్నారు. దీనిపై నివేదిక రూపొందించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, నర్సింగోజు రాజు, మాడరాజు యాదగిరి, వెన్నపూస నాంపల్లి, సంపత్, మాడరాజు యాదమ్మ, ఎన్నకూస యాదమ్మ పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి : ఎమ్మార్పీఎస్

జనగామ చౌరస్తా, మార్చి 16 : సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఉపేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా జిల్లాలో నిరసన దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్ట్ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అనంతరమే ఉద్యోగ నియామకాలు చేపడుతామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిశోర్, రవీందర్, మహేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందజేత

పుస్తె, మట్టెలు అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధులు

బచ్చన్నపేట/జనగామ రూరల్, మార్చి 16 : మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన ఓ పేదింటి పెళ్లికి వాస్విక్ ఫౌండేషన్ చేయూతనిచ్చింది. ఇందిరానగర్‌కు చెందిన కొన్నె ఎల్లమ్మ, కిష్టయ్య దంపతుల కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. వీరి పేద కుటుంబం కావడంతో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి వెంటనే స్పందించి పుస్తెమట్టెలను ఫౌండేషన్ ప్రతినిధి ఆముదాల భూపాల్‌రెడ్డి ద్వారా వధువకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గంధమల్ల నరేందర్, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, జంపయ్య, కిష్టయ్య, వినోద్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జనగామ మండలం వెంకిర్యాలలో పేద దళిత కుటుంబానికి చెందిన కర్రె సాయిలు-స్వరూప దంపతుల కుమార్తె అఖిల వివాహానికి టీఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు తాళ్లపల్లి శివరాంగౌడ్ పుస్తె మట్టెలు అందించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం తమవంతుగా సాయం అదిస్తున్నామని అన్నారు.

పేదలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, మార్చి 16: సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 70 మంది లబ్ధిదారులకు రూ.26 లక్షల 80 వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తానన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు రాపాక సత్